# నిర్గమ కాండము 2వఅధ్యాయము

## మోషే జననము

1 లేవి వంశస్థుడొకడు వెళ్లి లేవి కుమార్తెను వివాహము చేసికొనెను. 2 ఆ స్త్రీ గర్భవతియై కుమారుని కని, వాడు సుందరుడై యుండుట చూచి మూడునెలలు వానిని దాచెను. 3 తరువాత ఆమెవాని దాచలేక వానికొరకు ఒక జమ్ముపెట్టె తీసికొని, దానికి జిగటమన్నును కీలును పూసి, అందులో ఆ పిల్లవానిని పెట్టి యేటియొద్దన జమ్ములో దానిని ఉంచగా, 4 వానికేమి సంభవించునో తెలిసికొనుటకు వాని అక్క దూరముగా నిలిచియుండెను.

**Exodus 2 ;*Moses is born, and exposed on the river.*** 2:1 And there went a man of the house of Levi, and took *to wife* a daughter of Levi. 2:2 And the woman conceived, and bare a son: and when she saw him that he *was a* goodly *child,* she hid him three months. 2:3 And when she could not longer hide him, she took for him an ark of bulrushes, and daubed it with slime and with pitch, and put the child therein; and she laid *it* in the flags by the river's brink. 2:4 And his sister stood afar off, to wit what would be done to him.

## ఫరో కుమార్తెకు దొరికిన ఆ పెట్టె

5 ఫరో కుమార్తె స్నానము చేయుటకు ఏటికి వచ్చెను. ఆమె పనికత్తెలు ఏటియొద్దన నడుచుచుండగా ఆమె నాచులోని ఆ పెట్టెను చూచి, తన పనికత్తె నొకతెను పంపాని తెప్పించి, 6 తెరచి ఆ పిల్లవాని చూచినప్పుడు ఆ పిల్లవాడు ఏడ్చుచుండగా చూచి వానియందు కనికరించి – వీడు హెబ్రీయుల పిల్లలలో నొకడనెను. 7 అప్పుడు వాని అక్క ఫరో కుమార్తెతో నీకొరకు ఈ పిల్లవాని పెంచుటకు నేను వెళ్లి హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని పిలుచుకొని వత్తునా అనెను. 8 అందుకు ఫరో కుమార్తె – వెళ్లుమని చెప్పగా ఆ చిన్నది వెళ్లి ఆ బిడ్డ తల్లిని పిలుచుకొని వచ్చెను. 9 ఫరో కుమార్తె ఆమెతో– ఈ బిడ్డను తీసికొని పోయి నాకొరకు వానికి పాలిచ్చి పెంచుము, నేను నీకు జీతమిచ్చెదనని చెప్పగా, ఆ స్త్రీ ఆ బిడ్డను తీసికొనిపోయి పాలిచ్చి పెంచెను. 10 ఆ బిడ్డ పెద్దవాడైన తరువాత ఆమె ఫరో కుమార్తె యొద్దకు అతని తీసికొని వచ్చెను. అతడు ఆమెకు కుమారుడాయెను.ఆమె–నీటిలోనుండి ఇతని తీసితినని చెప్పి అతనికి మోషే అను పేరు పెట్టెను.

***He is found, and brought up by Pharaoh's daughter.*** 2:5 And the daughter of Pharaoh came down to wash *herself* at the river; and her maidens walked along by the river's side; and when she saw the ark among the flags, she sent her maid to fetch it. 2:6 And when she had opened *it,* she saw the child: and, behold, the babe wept. And she had compassion on him, and said, This *is one* of the Hebrews' children. 2:7 Then said his sister to Pharaoh's daughter, Shall I go and call to thee a nurse of the Hebrew women, that she may nurse the child for thee? 2:8 And Pharaoh's daughter said to her, Go. And the maid went and called the child's mother. 2:9 And Pharaoh's daughter said unto her, Take this child away, and nurse it for me, and I will give *thee* thy wages. And the woman took the child, and nursed it. 2:10 And the child grew, and she brought him unto Pharaoh's daughter, and he became her son. And she called his name Moses: and she said, Because I drew him out of the water.

## ఐగుప్తీయుని చంపి మిద్యానుకు మోషే

11 ఆ దినములలో మోషే పెద్దవాడై తన జనులయొద్దకు పోయి వారి భారములను చూచెను. అప్పుడతడు తన జనులలో ఒక హెబ్రీయుని ఒక ఐగుప్తీయుడు కొట్టగా చూచెను. 12అతడు ఇటు అటు తిరిగి చూచి యెవడును లేకపోగా ఆ ఐగుప్తీయుని చంపియిసుకలో వాని కప్పి పెట్టెను. 13 మరునాడు అతడు బయట నడిచి వెళ్లుచుండగా హెబ్రీయులైన మనుష్యులిద్దరు పోట్లాడుచుండిరి. 14 అప్పు డతడు అన్యాయము చేసినవాని చూచి–నీ వేల నీ పొరుగు వాని కొట్టుచున్నావని అడుగగా అతడు–మామీద నిన్ను అధికారినిగాను తీర్పరినిగాను నియమించినవాడెవడు? నీవు ఆ ఐగుప్తీయుని చంపినట్లు నన్నును చంపవలెనని అనుకొనుచున్నావా అనెను. అందుకు మోషే –నిశ్చయముగా ఈ సంగతి బయలు పడెననుకొని భయపడెను. 15 ఫరో ఆ సంగతి విని మోషేను చంప చూచెనుగాని, మోషే ఫరో యెదుటనుండి పారిపోయి మిద్యాను దేశములో నిలిచి పోయి యొక బావియొద్ద కూర్చుండెను. 16 మిద్యాను యాజకునికి ఏడుగురు కుమార్తెలుండిరి. వారు వచ్చి తమ తం&రడి మందకు పెట్టుటకు నీళ్లు చేది తొట్లను నింపు చుండగా 17మందకాపరులు వచ్చి వారిని తోలివేసిరి.అప్పుడు మోషే లేచి వారికి సహాయము చేసి మందకునీళ్లు పెట్టెను.

***Moses slays an Egyptian, and flees to Midian.*** 2:11 And it came to pass in those days, when Moses was grown, that he went out unto his brethren, and looked on their burdens: and he spied an Egyptian smiting an Hebrew, one of his brethren. 2:12 And he looked this way and that way, and when he saw that *there was* no man, he slew the Egyptian, and hid him in the sand. 2:13 And when he went out the second day, behold, two men of the Hebrews strove together: and he said to him that did the wrong, Wherefore smitest thou thy fellow? 2:14 And he said, Who made thee a prince and a judge over us? intendest thou to kill me, as thou killedst the Egyptian? And Moses feared, and said, Surely this thing is known. 2:15 Now when Pharaoh heard this thing, he sought to slay Moses. But Moses fled from the face of Pharaoh, and dwelt in the land of Midian: and he sat down by a well.

## సిప్పోరాతో వివాహము

18 వారు తమ తండ్రియైన రగూయేలు నొద్దకు వచ్చినప్పుడు అతడు – నేడు మీరింత త్వరగా ఎట్లు వచ్చితిరనెను. 19 అందుకు
వారు – ఐగుప్తీయుడొకడు మందకాపరుల చేతిలోనుండి మమ్మును తప్పించివడిగా నీళ్లు చేది మన మందకు పెట్టెననగా 20 ఆతడు
తన కుమార్తెలతో – అతడెక్కడ? ఆ మనుష్యుని ఏల విడిచి వచ్చితిరి? భోజనముకు అతని పిలుచుకొని రండనెను. 21 మోషే ఆ
మనుష్యునితో నివసించుటకు సమ్మతించెను.అతడు తన కుమార్తెయైన సిప్పోరాను మోషే కిచ్చెను. 22 ఆమె ఒక కుమారుని కనినప్పుడు
మోషే – నేను అన్యదేశములో పరదేశినై యుంటిననుకొని వానికి గెర్షోము (పరదేశి) అను పేరు పెట్టెను.

***Moses marries the daughter of Jethro.*** 2:16 Now the priest of Midian had seven daughters: and they came and drew *water,* and filled the troughs to water their father's flock. 2:17 And the shepherds came and drove them away: but Moses stood up and helped them, and watered their flock. 2:18 And when they came to Reuel their father, he said, How *is it that* ye are come so soon to day? 2:19 And they said, An Egyptian delivered us out of the hand of the shepherds, and also drew *water* enough for us, and watered the flock. 2:20 And he said unto his daughters, And where *is* he? why *is* it *that* ye have left the man? call him, that he may eat bread. 2:21 And Moses was content to dwell with the man: and he gave Moses Zipporah his daughter. 2:22 And she bare *him* a son, and he called his name Gershom: for he said, I have been a stranger in a strange land.

## ఇశ్రాయేలీయుల మొర

23 అలాగున అనేకదినములు జరిగిన మీదట ఐగుప్తురాజు చనిపోయెను. ఇశ్రాయేలీయులు తాము చేయుచున్న వెట్టి పనులను
బట్టి నిట్టూర్పులు విడుచుచు మొరపెట్టుచుండగా, తమ వెట్టి పనులను బట్టివారు పెట్టిన మొర దేవుని యొద్దకు చేరెను. 24 కాగా
దేవుడు వారి మూలుగును విని, అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసికొనెను. 25 దేవుడు
ఇశ్రాయేలీయులను చూచెను; దేవుడు వారియందు లక్ష్యముంచెను.

***God hears the Israelites.*** 2:23 And it came to pass in process of time, that the king of Egypt died: and the children of Israel sighed by reason of the bondage, and they cried, and their cry came up unto God by reason of the bondage. 2:24 And God heard their groaning, and God remembered his covenant with Abraham, with Isaac, and with Jacob. 2:25 And God looked upon the children of Israel, and God had respect unto *them.*